క్లుప్తంగా

ప్రజాస్వామ్యానికి ఓటే పునాది



అవగాహన కల్పిస్తున్న కళాబృందం

జ్యోతినగర్: ఓటుహక్కు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని ఓటరు చైతన్య రథం, కళాజాత బృందంతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్ టౌన్‌షిప్‌లోని సెయింట్ క్లేర్ హైస్కూల్ ప్రాంతంలో మంగళవారం స్వీప్ నోడల్ అధికారి స్వరూప, మెప్మా, ఆర్పీలు, బూత్‌లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని, ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ భవిష్యత్‌ను మార్చేస్తుందన్నారు. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18ఏళ్లు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఓటుహక్కును కల్పించిందని, కాబట్టి అర్హులందరూ ఓటుహక్కును ఉపయోగించుకోవాలని సూచించారు. ఎటువంటి ఒత్తిడికి ప్రభావితం కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని కోరారు. అనంతరం కళాజాత బృందం ఓటుహక్కు వినియోగంపై పాటలు పాడారు. మెప్మా ఆర్పీలు, కళాకారులు, స్థానికులు పాల్గొన్నారు.

ఐక్యతకు ప్రతిఒక్కరూ పాటుపడాలి



ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ మల్లికార్జున్

సుల్తానాబాద్: ప్రతి పౌరుడు ఐక్యతకు పాటుపడాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సిబ్బందితో పలు శాఖల్లో ప్రతిజ్ఞ చేయించారు. శ్రీవాణి జూనియర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఐక్యత దినోత్సవం గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శశాంక, ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సుల్తానాబాద్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, కమిషనర్ మల్లికార్జున్ కోరారు. మంగళవారం రాత్రి ఆటో ట్రాలీ ద్వారా పలు కాలనీల్లో ఫాగింగ్ చేపట్టారు. చలికాలం ప్రారంభం దశలో పలు రకాల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

రక్తదానం

కోల్‌సిటీ: గోదావరిఖనికి చెందిన దూడపాక మల్లేశ్ మంగళవారం ఆపదలో ఉన్న ఓ పేషెంట్‌కు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడాన్ని సామాజిక బాధ్యతగా వహించాలని పలు సంస్థల ప్రతినిధులు ఉప్పల శ్రీధర్, ఈదునూరి శంకర్ పిలుపునిచ్చారు. మంచిర్యాలలోని జనని వలంటరీ బ్లడ్ బ్యాంక్‌కు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసిన మల్లేశ్‌ను వారు అభినందించారు.

ఉద్యోగ విరమణ సన్మానం



ఎల్లయ్యను సన్మానిస్తున్న సిబ్బంది

పాలకుర్తి: మండలంలోని ఈసాలతక్కలపల్లి పశువైద్యశాలలో ఆఫీస్ సబార్డినేటర్‌గా సుదీర్ఘ కాలం పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఎల్లయ్యను మంగళవారం సన్మానించారు. పాలకుర్తి గ్రామ రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపల్లి, మంథని, గోదావరిఖని పశుసంవర్ధక శాఖ ఏడీలు రవీందర్‌రెడ్డి, రామస్వామి, సంపత్ రావు, జిల్లాలోని వివిధ మండలాల వెటర్నరీ డాక్టర్లు, ప్రజాప్రతినిధులు సత్కరించారు. మండల పశువైద్యాధికారి జునేద్‌ఖాన్, పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్ పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టాలి

మంథని: బాలికలు, మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టాలని మహిళా సాధికారికత జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ కోరారు. మంగళవారం మంథనిలోని అంగన్‌వాడీ సెక్టార్ సమావేశంలో బేటీ బచావో బేటీ పఢావోపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్, సఖీ సేవలపై అవగాహన కల్పించారు. సీడీపీవో పద్మశ్రీ, జెండర్ స్పెషలిస్టులు సుచరిత, సంధ్య ఉన్నారు.

ఇంటింటా 'భగీరథ' సరఫరా చేయాలి

- ఎంపీపీ కునారపు రేణుకదేవి



మాట్లాడుతున్న ఎంపీపీ కునారపు రేణుకదేవి

ఓదెల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ మంచినీటిని ఇంటింటా సరఫరా చేయాలని ఓదెల ఎంపీపీ కునారపు రేణుకదేవి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఎంపీపీ అధ్యక్షతన మంగళవారం మండల సభ జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలుతున్నాయని వైద్యసిబ్బంది ఏం చర్యలు తీసుకుంటున్నారని వైద్యసిబ్బందిని ప్రశ్నించారు. స్పందించిన ఓదెల, కొలనూర్ డాక్టర్లు షాబోద్దీన్, సంజనేష్ మాట్లాడుతూ గ్రామాల్లో క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఓదెల ఎంపీటీసీ బోడకుంట లక్ష్మి మాట్లాడుతూ భగీరథ పైపులైన్లు లేక మంచినీటి సరఫరా అద్రస్ లేదన్నారు. హరిపురం సర్పంచ్ గుండేటి మధు మాట్లాడుతూ ఎస్సారెస్పీ 41ఎల్ ఉప కాలువ నీటివరద వృథాగా పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్సారెస్పీ ఏఈఈ శివ మాట్లాడుతూ సహాయక చర్యలు చేపట్టి ఇబ్బందులను తొలగిస్తామన్నారు. కొలనూర్ సర్పంచ్ సామ మణెమ్మ మాట్లాడుతూ గ్రామంలో నాలుగేళ్లుగా విద్యుత్ స్తంభాలు వేశారు గానీ లైను వేయలేదని సభలో ట్రాన్స్‌కో సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. ఓదెల పశువైద్యాధికారి కుమారస్వామి మాట్లాడుతూ మండలంలో 8,569 పశువులకు వైద్యచికిత్స చేసినట్లు తెలిపారు. రెండోవిడతలో 135మందికి గొర్రెలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఎంపీడీవో జి.సత్తయ్య, ఎంపీవో వాజీద్, డాక్టర్లు మౌనిక, కమలాకుమారి, ట్రాన్స్‌కో ఏఈలు మోహన్‌నాయక్, రాజమల్లు, హార్టికల్చర్ ఏఈ జ్యోతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ స్రవంతి పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



గోదావరిఖనిటౌన్: ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో గోదావరిఖని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ ఉక్కుమనిషి పటేల్ జీవిత చరిత్రను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం అందరితో కలిసి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు.

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ మోడల్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించారు. అనంతరం త్రివర్ణ పతాకంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.



ముత్తారం జూనియర్ కళాశాలలో..

ముత్తారం: ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించారు. పూలమాలవేసి నివాళి అర్పించారు.

విద్యార్థులతో ర్యాలీ

ఫెర్టిలైజర్‌సిటీ: ప్రభాత బేటీ నేషనల్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ చైతన్యపురికాలనీలోని మంగళవారం అంగన్‌వాడీ కేంద్రంలో కుల, మతభేదాలు లేకుండా భారతీయ సమగ్రత సంస్కృతి సంప్రదాయాలను వస్త్ర అలంకరణలో విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులతో కాలనీలో ర్యాలీ నిర్వహించారు.



ఫెర్టిలైజర్‌సిటీ: ర్యాలీలో చిన్నారులు



మంథని: పూలమాల వేస్తున్న డీఏవో రవీందర్

మంథని: మంథని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి నిర్వహించారు. డీఏవో తూము రవీందర్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి



గోదావరిఖనిలో..

గోదావరిఖని: దేశ మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరాగాంధీ సేవలు మరువలేనివని పలువురు నాయకులు అన్నారు. ఆమె వర్ధంతి సందర్భంగా మంగళవారం పూలమాల వేసి నివాళి అర్పించారు. క్లస్టర్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్‌బాబు, చింతల రాజిరెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి నివాళి అర్పించారు.

ముత్తారం: ముత్తారంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతి నిర్వహించారు.



పెద్దపల్లిరూరల్: నివాళి అర్పిస్తున్న నాయకులు

రామగిరి: మండల కేంద్రంలో, లద్నాపూర్ గ్రామాల్లో ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో ఇందిరాగాంధీ వర్ధంతి నిర్వహించారు.

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తాలో నివాళి అర్పించారు.

గడపగడపకూ బీఆర్ఎస్



మేనిఫెస్టో గురించి వివరిస్తున్న నాయకులు

రామగిరి: మంథని ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థిగా పుట్ట మధును గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్ కోరారు. మండలంలోని నవాబ్‌పేట, కల్వచర్ల, సెంటినరీకాలనీలో మంగళవారం గడపగడపకూ బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మధన్నను గెలిపించుకుంటే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని మధన్నను గెలిపించాలని కోరారు. రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మ్యాదర బోయిన కుమార్‌యాదవ్, నాయకులు దామోర శ్రీనివాస్, గాజుల ప్రసాద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 16వ డివిజన్ కార్పొరేటర్ కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. కాలనీ రాణిరుద్రమదేవి సర్కిల్ చౌరస్తా ఏరియాలోని 100 మంది మహిళలు పార్టీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మూల విజయారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు కందెం సురేశ్, కాలనీ మహిళా అధ్యక్షురాలు విజయ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మూల విజయారెడ్డి

ఇంటింటికీ మేనిఫెస్టో పంపిణీ



ప్రచారం చేస్తున్న నాయకులు

ముత్తారం: ముత్తారంలో బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప-చంద్రమౌళి ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అడవిశ్రీరాంపూర్‌లో బర్ల చంద్రమౌళి, నాంసాని సమ్మయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. వైస్ ఎంపీపీ రవీందర్‌రావు, ఉపసర్పంచి దేవునూరి సతీశ్, నాయకులు చల్ల సమ్మయ్య, రాగుల రాజేశం, అలువోజ్ రవీందర్, బేద సంపత్, అల్లం సారయ్య పాల్గొన్నారు.

8న మండల సర్వసభ్య సమావేశం

ఎలిగేడు: ఎలిగేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నవంబర్ 8న ఉదయం 11గంటలకు ఎంపీపీ తానిపర్తి స్రవంతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసమూర్తి తెలిపారు.

బీఎస్పీతోనే బహుజనులకు రాజ్యాధికారం



ప్రచారంలో బీఎస్పీ నాయకులు

ఎలిగేడు: బీఎస్పీ అధికారంలోకి వస్తేనే బహుజనులకు సామాజిక న్యాయం, రాజకీయ అధికారం సాధ్యమవుతుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు గొట్టె రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కాంపెల్లి బాబు, పార్టీ మండల అధ్యక్షుడు మారం సతీశ్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం బీఎస్పీ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. సామాజిక, రాజకీయ అణచివేతకు గురైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల బహుజనులు నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ పెద్దపల్లి అభ్యర్థిగా పోటీ చేస్తున్న దాసరి ఉషకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాసంపల్లి నగేశ్, మహిళా మండల కన్వీనర్ బూస శారద, బీవీఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ ఇనుగునాల సాగర్, సెక్టార్ అధ్యక్షుడు బొమ్మ ఓంప్రకాష్, కుర్మ చంద్రమౌళి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రం కార్యాలయం మార్పు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి విద్యుత్ వినియోగదారులకు సంబంధించిన ఫ్యూజ్ ఆఫ్ కాల్, బిల్లుల వసూలు కేంద్రాన్ని న్యూపీకే రామయ్యకాలనీలోని కార్యాలయంలోకి మార్చినట్లు విద్యుత్ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

✦ సెల్‌ఫోన్ అప్పగింత

రామగిరి: మండలంలోని కల్వచర్లకు చెందిన రాకేశ్, నాగెపల్లికి చెందిన ప్రభాకర్ తమ ఫోన్‌లు పోగొట్టుకున్నామని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారు. కాగా రామగిరి పోలీసులు మంగళవారం ఫోన్‌లను గుర్తించి బాధితులకు అందజేశారు.

✦ బీజేపీలో చేరిక

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన పలువురు మహిళలు మంగళవారం మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అలుగువెల్లి కృష్ణవేణి ఆధ్వర్యంలో సునీల్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి అజయ్, నాయకులు సత్యప్రకాశ్, మచ్చగిరి రాము, మట్ట శంకర్, అరుణ్, సతీశ్, సదానందం పాల్గొన్నారు.

✦ నియామకం

రామగిరి: మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన తోట్ల రవిని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా మంగళవారం నియమించారు. నియామకపత్రాన్ని యూత్ కాంగ్రెస్ డివిజన్, మండల అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, దాసరి శివ అందజేశారు.

సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం



ప్రచారం చేస్తున్న దాసరి పుష్పలత

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం జరగాలని ఎమ్మెల్యే సతీమణి దాసరి పుష్పలత కోరారు. పట్టణంలోని నాలుగో వార్డులో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. హామీల మాట తప్పని నేత సీఎం కేసీఆర్ అని అన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని ఆశీర్వదించి ఓటు వేయాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ ఐల రమేశ్, పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, కౌన్సిలర్లు అరుణ, మమత నాయకులు పర్శరాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లిరూరల్: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం కనగర్తికి చెందిన పలువురు నాయకులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. బుట్టి అంజయ్య, మొగిలి, మధునయ్య, అంజయ్య, అనిల్, రామ్మూర్తి, శ్రీరాం, లక్ష్మయ్య, కుమార్, రామస్వామి, రాజయ్య, పోచాలు, రజనీకాంత్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే కండువా కప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం భోజన్నపేటలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలి



ప్రచారంలో విజయరమణారావు

ఓదెల: ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు కోరారు. మండలంలోని చిన్నకొమిర, బీమారిపల్లె గ్రామాల్లో మంగళవారం రాత్రి గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా కాంగ్రెస్ ఉంటుందన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అండగా నిలవాలి

పెద్దపల్లిరూరల్: ఈసారి జరిగే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకే అండగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు కోరారు. పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట, గొల్లపల్లి, కొత్తపల్లి గ్రామాలకు చెందిన పలువురు నాయకులు మంగళవారం పార్టీలో చేరారు. నాయకులు అరుణ్, లక్ష్మయ్య, శ్రీనివాస్, చంద్రయ్య, మల్లయ్య, మహేందర్, ఐలయ్య, కొమురయ్య, పోచమల్లు, అజయ్ పాల్గొన్నారు.

పార్టీలో చేరికలు

ఎలిగేడు: కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని ఏఐసీసీ అధికార ప్రతినిధి డోలీ శర్మ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పెద్దపల్లి అసెంబ్లీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు. ఎలిగేడు మండలానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, నాయిబ్రాహ్మణ సేవాసంఘం సభ్యులు తంగళ్లపల్లి రాయబోసు(సంఘం అధ్యక్షులు) సుందరిగి సంతోష్(ఉపాధ్యక్షులు)తోపాటు సంఘం సభ్యులు, జూలపల్లి మండల వెంకట్రావుపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, వార్డుసభ్యులు పర్లపల్లి రవి, పుట్ట గంగయ్య, పెద్దపల్లి మండలం కొత్తపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, సుల్తానాబాద్ మండలం నారాయణరావుపల్లికి చెందిన మాజీ వార్డుసభ్యులు, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎలిగేడు మండలం శివపల్లిలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం



ప్రచారం చేస్తున్న దాసరి ప్రశాంత్‌రెడ్డి

జూలపల్లి: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తనయుడు ప్రశాంత్ రెడ్డి కోరారు. మండలంలోని కాచాపూర్‌లో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. నాగులపల్లెలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ పార్టీ నాయకులు, రైతులతో సమావేశం నిర్వహించి బీఆర్ఎస్ కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. పెద్దాపూర్, తెలుకుంటలో కరపత్రాలతో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచారంలో నాయకులు గండు భగవంతరావ్, రాంగోపాల్‌రెడ్డి, రాజేశం, శ్రీనివాస్, సతీశ్ ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు



ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు

రామగిరి: బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, సర్పంచ్ అల్లం పద్మ తెలిపారు. సోమవారం రాత్రి పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సెంటినరీకాలనీ ఎస్‌టీ-2, టీ-2 క్వార్టర్స్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను నమ్మొద్దని, కాంగ్రెస్ నాయకులు నోట్ల సంచులతో వచ్చి మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఇంటింటికీ బీఆర్ఎస్ మేనిఫెస్టోను కార్మికులకు వివరిస్తూ కార్మికుల హక్కుల సాధన బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామోర శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుద్దె ఉదయ్, నాయకులు కాపురబోయిన భాస్కర్, అల్లం తిరుపతి, తన్నీరు ప్రదీప్, గండి శ్రీనివాస్‌గౌడ్, బొడిగె క్రాంతి గౌడ్, శేషగిరి పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై ప్రచారం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గెలిపించాలని ఓటర్లను కోరారు. మండలంలోని పోతారంలో మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం, ముత్తారంలో సర్పంచ్ తూటి రజితరఫీ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. నాయకులు మద్దెల రాజయ్య, వజీద్‌పాషా, ప్రభాకర్, జితేందర్, వెంకన్న పాల్గొన్నారు.

రామగిరి మండలంలో..

రామగిరి: మండలంలోని కల్వచర్ల, లొంకకేసారం గ్రామాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. అన్నివర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబును గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామశాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య, ఎంపీటీసీ కొట్టె సందీప్, నాయకులు రాచకొండ శంకర్, అనవేని శ్రీనివాస్, కన్నూరి శ్రీనివాస్, నాంసాని సందీప్, వీరవేని రాజమౌళి, ఆర్ల శ్రావణ్, జంగిలి తిరుపతి, దాసరి మనోజ్, మామిడి హరీశ్ పాల్గొన్నారు.

నగదు తరలింపునకు రశీదు చూపాలి



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

కాల్వశ్రీరాంపూర్: అసెంబ్లీ ఎన్నికల కోడ్ ఉన్నందున రామగుండం సీపీ ఆదేశాల మేరకు ప్రజలు నగదు, ఆభరణాలు తీసుకెళ్తున్నప్పుడు సరైన ధృవీకరణ పత్రాలు, రశీదులు వెంట తీసుకురావాలని కాల్వశ్రీరాంపూర్ ఎస్సై శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కూనారం బ్రిడ్జి క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం వాహనాలను తనిఖీ చేశారు. వస్త్ర వ్యాపారులు, ఫైనాన్స్ వ్యాపారులు, కలెక్షన్ బాయ్స్ వద్ద నగదు రశీదులు సరి చూసి వదిలిపెట్టారు. కార్యక్రమంలో ఏఎస్సై నీలిమ, సీఆర్‌పీఎఫ్ జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు.